క్లుప్తంగా

నేడు మంత్రి సురేష్ నామినేషన్ కార్యక్రమం

సింగరాయకొండ (మద్దిపాడు): వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నామినేషన్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని, మంత్రి మేరుగు నాగార్జున, ఎమ్మెల్యే టీజేఆర్ పాల్గొంటారన్నారు. మంత్రి సురేష్ ఉదయం 8 గంటల లోపు సర్వమత ప్రార్థనలు నిర్వహించి సింగరాయకొండ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలు దేరి జరుగుమల్లి అడ్డరోడ్డు మీదుగా టంగుటూరులో బొమ్మల సెంటర్ మీదుగా కొండపి రోడ్డు నుంచి ర్యాలీ నిర్వహించి కొండపి చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారు. తరువాత తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తారన్నారు.

కనులపండువగా తిరునాళ్ల



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి, కుటుంబసభ్యులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని శీలం వారిపల్లెలో గ్రామ దేవతలు అంకాళమ్మ, పోలేరమ్మ తిరునాళ్ల ఆదివారం కనులపండువగా సాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పొంగళ్లు పొంగించి ఆలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. పూజల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, కదిరి ప్రకాష్‌రావు, కదిరి పార్థసారధి, కదిరి రమణయ్య, వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, కొట్టే శ్రీను, వెంకయ్య, శీలం మాధవరెడ్డి, జక్కం వెంకటాద్రి, భక్తులు పాల్గొన్నారు.

టంగుటూరు గ్రంథాలయంలో చదవడం నాకిష్టం



టంగుటూరు గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో చదవటం నాకిష్టం కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధనరాజు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు చక్కగా పాల్గొని గ్రంథాలయంలో పుస్తకాలు, హిందీ పద్యాలు చదివారు. త్వరలో వేసవి తరగతులు ప్రారంభిచనున్నామని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



తిమ్మారెడ్డిపల్లిలో గ్రామస్తులకు సూచలిస్తున్న సీఐ దాసరి వెంకటేశ్వరరావు.

హనుమంతునిపాడు: సాధారణ ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కనిగిరి సీఐ దాసరి వెంకటేశ్వరరావు, ఎస్సై కె.శివనాగరాజు అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో ఆదివారం రాత్రి ఎన్నికల నియమ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

నిబద్ధతతో పనిచేస్తే తగిన గుర్తింపు



పొట్లూరి నాగభూషణాచారిని సన్మానిస్తున్న ఎంఈఓలు

సీఎస్‌పురం(పామూరు): ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి నాగభూషణాచారి అని ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని గణేషునిపల్లి ఎంపీపీఎస్ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ వచ్చే మేనెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్న పాఠశాల హెచ్‌యం పొట్లూరి నాగభూషణాచారిని ఆదివారం పాఠశాల ఉపాధ్యాయుడు పి.మాలకొండయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలు, పలవురు ప్రజాప్రతినిధులు సన్మానించారు. హెచ్‌ఎంలు ఖాదరున్నీసాబేగం, హనుమంతరావు, కమ్మనేతి వెంకటేశ్వర్లు, షేక్.నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

కనిగిరి వైఎస్సార్ సీపీలో జోష్..!

- ఓ వైపు పార్టీలో చేరికలు.. మరో వైపు ముమ్మర ప్రచారం
- కీలకమైన నాయకులంతా విస్తృత ప్రచారం
- అభ్యర్థి దద్దాల కుటుంబసభ్యులంతా ప్రచారంలోనే..
- టీడీపీ శ్రేణుల్లో వణుకు



ఎన్నికల ప్రచారంలో దద్దాల నారాయణ(ఫైల్)

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. దద్దాల నారాయణతో పాటు, ఆయన సతీమణి దద్దాల మంజు భార్గవి, కుటుంబ సభ్యులంతా జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కనిగిరి మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. పామూరు, వెలిగండ్ల, సీఎస్‌పురం, హెచ్‌ఎంపాడు, పీసీపల్లి మండలాల్లో విస్తృతంగా ఇంటింటిగి తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తనను ఆశీర్వదించండి.. నిత్యం అందుబాటులో ఉంటా.. నాయకుడిలా కాకుండా.. సేవకుడిలా పనిచేస్తా అంటూ దద్దాల నారాయణను గడప గడపకు తిరుగుతున్నారు.

ప్రతి ఊరిలో అపూర్వ స్పందన..

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దద్దాల నారాయణకు అపూర్వ స్వాగతం లభిస్తోంది. పూలవర్షం కురిపిస్తూ, మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివస్తూ భారీ ర్యాలీగా ఎన్నికల ప్రచారాన్ని ముందుకు నడుపుతున్నారు. ప్రజలతో మమేకమవుతూ..వారిని ఆప్యాయంగా పలకరిస్తూ దద్దాల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీలో జరిగిన మేలును వివరిస్తూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. సంక్షేమ పథకాలు సుదీర్ఘకాలం కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరుతున్నారు. మరో వైపు చంద్రబాబు కూటమి.. ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తూ వారిని ఉత్తేజపరుస్తున్నారు. జగనన్నపై టీడీపీ దుష్ట కూటమి చేస్తున్న దుర్మార్గ చర్యలు ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్య పరుస్తూ దద్దాల నారాయణ ముందుకు సాగుతున్నారు.

టీడీపీని ఛీకొడుతూ.. వైఎస్సార్ సీపీలోకి వలసల పర్వం



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరుతున్న వారిని పార్టీలో ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్(ఫైల్)

గ్రామాల్లో ప్రజలు టీడీపీ కూటమిని ఛీకొడుతూ.. సంక్షేమానికి జై కొడుతూ.. జయహో జగనన్న నినాదాలతో వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. గత వారం రోజుల వ్యవధిలో వెలిగండ్ల, సీఎస్‌పురం, పామూరు మండలాల్లో వందల కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎస్‌పురం మండలం కంభంపాడు, అగ్రహారంలో 55 కుటుంబాలు, పామూరు పట్టణంలో 85 కుటుంబాలు ముస్లింలు, బీసీలు పార్టీలో చేరారు. అలాగే పామూరు మండంలోని వగ్గంపల్లి, రావిగుంట్లపల్లి, నిమ్మచెట్లపల్లి, భూమిరెడ్డి పల్లి గ్రామాల్లో 155 కుటుంబాలు పార్టీలో చేరారు. కనిగిరి, వెలిగండ్ల, పీసీపల్లి, హెచ్‌ఎంపాడు మండలాల్లో వందల కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతుండటంతో టీడీపీ శ్రేణుల్లో వణుకు మొదలైంది.

సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకుందాం

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ

పామూరు: సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని మీరాపురం, కోడిగుంపల గ్రామాల్లో ఆదివారం డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, తాళ్ల నాగేశ్వరరావు, కొప్పల్లి నాగరాజు, చీమలదిన్నె రమణయ్య, మన్నం మాధవరావు, మాదిరెడ్డి నారాయణరెడ్డి గుడిమెట్ల వేణుగోపాల్, చప్పిడి అజయ్, కరణం వెంకట్రావు, మాటూరి కిషోర్, మన్నం కొండలరావు, తొలుచూరి మాలకొండయ్య, భీమవరపు మాల్యాద్రి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. మండలంలోని మెటుపల్లి, నడింపల్లి, కొత్త కండ్రిక, పాతకండ్రిక, కవ్వంపాడు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజుభార్గవి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.



మీరాపురంలో ప్రచారం చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్, గోనా జేమ్స్, నాయకులు వై నాగూర్‌యాదవ్, కె.వెంకట్రామయ్య, యెలిక రమణయ్య, శివరామిరెడ్డి, టి.నాని, గంజి రవీంద్ర, పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్నతోనే పేదల ప్రజల సంక్షేమ సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. కొండారెడ్డిపల్లి పంచాయతీలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలతో పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం జగన్ అన్నారు. సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, ఆదినారయణరెడ్డి, రుద్రపాటి రాజు, కె.నారాయణ, సర్పంచ్ కత్తి రాజారావు తదితరులు పాల్గొన్నారు.



మోటుపల్లిలో ప్రచారం చేస్తున్న దద్దాల మంజుభార్గవి



కొండారెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు



కోడిగుంపలలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల



పద్మాపురంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల



రేగిచెట్లపల్లెలో పార్టీలో చేరిన వారితో దద్దాల

పామూరు: వైఎస్సార్ సీపీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. మండలంలోని కోడిగుంపలలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చీమలదిన్నె రమణయ్య, కొప్పల్లి నాగరాజుల ఆధ్వర్యంలో 21 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన నల్లగట్ల నరసింహ, చీమలదిన్నె మాలకొండయ్య, మోడి మహేంద్ర, కొల్లా శ్రీరాములు, పడుచూరి పెద్దన్న, మణి, కంచర్ల మహేంద్ర, కల్లేపల్లి నాగదత్తు, డబ్బుగొట్టు వెంగయ్య, వెంకయ్య, శ్రీను, కంచర్ల మహేష్‌తోపాటు మొత్తం 21 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరగా వారికి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, తాళ్ల నాగేశ్వరరావు, మన్నం మాధవరావు, గుడిమెట్ల వేణుగోపాల్, చప్పిడి అజయ్, వెంకట్రావు, చీమలదిన్నె రమణయ్య, మాటూరి కిషోర్, మన్నం కొండలరావు, తొలుచూరి మాలకొండయ్య, భీమవరపు మాల్యాద్రి, కొండయ్య, మాదిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్టం సస్యశ్యామలంగా ఉందని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని పద్మాపురంలో 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఇత్తడి ఎలిశమ్మ, ఎస్తేరమ్మ, సునీత, అరుణమ్మ, చిన్నమ్మ, రత్తమ్మ, దానమ్మ, నవనీతమ్మ, ఎమేలమ్మ లు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. **పామూరు:** మండలంలోని లక్ష్మీనరసాపురం పంచాయతీ పరిధిలోని టీడీపీకి చెందిన 11 కుటుంబాలు ఆదివారం రాత్రి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు బండారు రోశయ్య, బత్తుల ఆదిలక్ష్మమ్మ, మునుసూరి కొండయ్య, మునునూరి పుల్లయ్య, బత్తుల హజరత్, నల్లపాటి వెంకటరత్నం, ఇల్లూరి ధనమ్మ, బత్తుల హరి, గట్టు సాయి, శీలం నారాయణరెడ్డిలకు డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్, మాజీ సర్పంచ్ తవ్వా మాలకొండారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

8 వ్యవసాయ బోరు మోటార్లు చోరీ

హనుమంతునిపాడు: మండల పరిధిలోని కిష్టంపల్లిలో 8 వ్యవసాయ బోరు మోటార్లు చోరీకి గురయ్యాయి. ఈ ఘటన ఆదివారం వెలుగు చూసింది. పోలీసుల సమాచారం మేరకు..బాధిత రైతులు సూరపురెడ్డి తిరుపతరెడ్డివి 3 మోటార్లు, సురపురెడ్డి వెంకటేశ్వరెడ్డి 3 మోటార్లు, తేలుకుట్ల ఐతయ్య 2 మోటార్లు శనివారం రాత్రి చోరీకి గురైనట్లు తెలిపారు. బాధితులు దోమలేటిలోని నీటి గుంటల వద్ద మోటార్లు ఏర్పాటు చేసుకొని నీటిని పెట్టుకుంటున్నారు. ఆదివారం వెళ్లి చూసేసరికి బోరు మోటార్లు అపహరణకు గురైనట్లు గుర్తించి రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివనాగరాజు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహానివేదన



-గోపూజలో అర్చకులు, పాల్గొన్న నాయకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు చేశారు. అనంతరం గోవుకు శాస్త్రోక్తంగా అర్చకులు గోపూజ నిర్వహించారు. భజంత్రీల మేళతాళాలనడుమ మహానైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ముదుమాల నారాయణరెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి, పక్కన ఆరు మండలాల నాయకులు

నామినేషన్ ఏర్పాట్లు పూర్తి

కొండపి (మద్దిపాడు): పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదికను ఆదివారం ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఆదివారం జరగనున్న నామినేషన్ కార్యక్రమాన్ని వేడుకులా చేయాలని నియోజకవర్గ ఆరు మండలాల నాయకులకు తెలియజేశారు. ఈ సభకు దాదుపు 30 వేల మంది నాయకులు కార్యకర్తలు హాజరవుతారని అన్ని సౌకార్యలు ఏర్పాటు చేశామన్నారు. సింగరాయకొండ నుంచి ర్యాలీగా కొండపికి వచ్చి, బహిరంగ సభ అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తామని చెప్పారు. కొండపి మండల కన్వీనర్ కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ మురళి, శింగరాయకొండ మండల కన్వీనర్ సామంతుల రవి కుమార్, కొండపి మండల నాయకులు బొక్కిసం సుబ్బారావు, వేముల రమేష్, మారెడ్డి వెంకటాద్రి, చింతల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కోటరాజు, మండవ కొండయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ రమేష్, సుధాకర్, నరసింహ, సుబ్బారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని నందనవనం పంచాయతీకి చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ మాజీ సర్పంచ్ ఆకుమల్ల నాగబ్రహ్మాచారి, ఉపసర్పంచ్ ముసలయ్య, నాయకులు కోటపాటి రమణారెడ్డి ఆధ్వర్యంలో వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహేష్ యాదవ్, తిరుపతయ్య యాదవ్, గురవయ్య యాదవ్, పోలిచర్ల కమలమ్మ, గోన మరియమ్మ, పరిశపోగు సునీత, పరిశపోగు చినమ్మ, సామేలు, హేస్తారమ్మ, వేల్పుల నయోమి, జుటికే, ఎలిసేమ్మ, గోన రామయ్య తదితరులు ఉన్నారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, ఏరువ వెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన నందనవనం పంచాయతీవాసులు

నిబంధనల లేమి.. ప్రమాదాల ఊబి

టంగుటూరు: రోడ్డు ప్రమాదాలు అరికట్టాల్సిన సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ అధికారులు తూతూమంత్రంగా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దారులు చూపుతున్నారు. టంగుటూరు జాతీయ రహదారి సమీపంలో మార్జిన్లో చెట్లు నాటారు. వాటిని సంరక్షించటానికి నీటిని ట్యాంకర్‌తో పోస్తున్నారు. కానీ మంచి నీరు పోస్తున్న సిబ్బందికి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఏర్పాటు చేసిన కోన్లు గాలికి నడి రోడ్డు పైకి వచ్చాయి. ఈ క్రమంలో ఒక కారుకు అడ్డురావటంతో డ్రై వర్ అప్రమత్తమై చాకచక్యంగా ప్రమాదం నుంచి తప్పించాడు. కారులో ఉన్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు. జాతీయ రహదారి అధికారులు నిర్లక్ష్యంతో ప్రమాదాలు గతంలో ఎన్నో జరిగాయి. ఈ ప్రమాదం వీడియో, ఫొటోను సాక్షితో పంచుకున్నారు. ఇలా జరగటం రెండో సారి అన్నారు. వాస్తవానికి కోన్ల మధ్య తాడును ఏర్పాటు చేయాలని, ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.



టంగుటూరు సమీపంలో నడి రోడ్డుపైకి వచ్చిన కోన్

వలేటి రాఘవులకు ఘన నివాళి

కందుకూరు: ప్రముఖ సీపీఐ నాయకుడు దివంగత వలేటి రాఘవులు 3వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య.. రాఘవులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కందుకూరులో సీపీఐకి సభ్యుడిగా ఉన్న మొదటి వ్యక్తి వలేటి రాఘవులు అని, కందుకూరులో పార్టీ స్థిరంగా ఉందంటే అందుకు రాఘవులు చేసిన పోరాటాలే కారణమని వివరించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయాల సాధనకు నేటి యువత కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత రాజకీయాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగా ఉన్నాయని, వాటి ప్రలోభాలకు లోనవకుండా కమ్యూనిస్టుగా ప్రతి సభ్యుడు పోరాటం చేయాలన్నారు. 2024 ఎన్నికల ప్రభావం ఏపీపై తీవ్రంగా ఉందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చేసిందేమీ లేకపోగా దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సీపీఐ, సీపీఎం బలబర్చిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య, రాఘవుల కుటుంబ సభ్యులు స్టాలిన్, కోటేశ్వరమ్మ, ప్రమీల, మల్లిఖార్జున, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనంద మోహన్, నాయకులు డి. ఆదినారాయణ, ఎం. లక్ష్మీనారాయణ, ఎన్. నర్సయ్య, కృష్ణబాబు, రమణయ్య, దుర్గాప్రసాద్, బాల బ్రహ్మాచారి, రాము, జి. రాము, జలదంకి రమణయ్య, నరేష్, ఉప్పుటూరి మాధవరావు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ నెల్లూరు జిల్లా, కందుకూరు వాసి అయిన M.v. Mayur nadh, s/o late chenchaiah ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని నెల్లూరు జిల్లా, కందుకూరు వాసి అయిన మద్దాలి శకుంతల W/o వెంకట నరసింహారావు ఇను వారి దగ్గర నుంచి కొనదల్చినాడు. కావున ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి తెలుపగలరు. Cellno. +919490012209.

షెడ్యూలు : శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు స.డి., కందుకూరు మునిసిపాలిటీ, కందుకూరు టౌను నందలి సర్వే నెం. 865/1A1A2A1 రుకు బలరామయ్యతోట ఏరియా, 22వ వార్డు, డోరు నెం. 22-1-18/3 రుకు అసెస్‌మెంట్ నెం. 1033011166 రుకొని ఆస్తికి హద్దులు : తూ॥ పచ్చవ సుబ్బయ్య కొంత వరకు, మేకల మాల్యాద్రి గార్ల ఇల్లు, యీ దిశకొలత 100 అ॥ ద॥ బూర్పు యల్లమంద గారి ఇల్లు, యీ దిశకొలత 22 అ॥ ప॥ భారతుల పర్వత వర్ధని గారి ప్రహరీగోడ, యీ దిశ కొలత 100అ॥ ఉ॥ మునిసిపాలిటి రోడ్డు, యీ దిశ కొలత 22 అ॥

యీ హద్దులలోని సదరు కొలతలు ప్రకారం 2200 చ.అలు లేక 244.44 చ.గలు లేక 205.33 చ.మీలు లేక 30 గదుల 40 చ. అలు గల స్థలమును. యీ స్థలములో నిర్మించియున్న షుమారు 10 1/2 గదులు RCC శ్లాబు కట్టబడి.

మద్దాలి జగదీష్, న్యాయవాది
కందుకూరు, ఎస్పీ ఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
సెల్ నెం. 9951992877